ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

# సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

**Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.**

**A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 84-89**

## భారత దేశ అధికార (రాజ) భాష హింది

ఏ. సాంబశివ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హింది, 99089 22678

గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, గోదావరిఖని, జిల్లా: పెద్దపల్లి,

మెయిల్ ఐడి: asrhindi@gmail.com

**స్థూల అంశం:**

**అధికార భాషకు అర్థం – "దేశ రాజ్యాంగం ద్వార స్వీకరించబడి, కేంద్ర ప్రభుత్వ ఉత్తర – ప్రత్యుత్తరాలకు ఉపయోగించే భాష."** ఏ దేశంలోనైనా ప్రభుత్వ కార్యకలాపాలు ఏ భాషలోనైతే జరపడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ద్వార కొన్ని ఆదేశాలు ఇవ్వబడతాయో, దాన్ని ఆ దేశం యొక్క అధికార భాషగా పిలుస్తారు.

భారత రాజ్యాంగంలో హింది కి అధికార భాష హోదానైతే కల్పించారు కాని, దీనితో పాటు కొన్ని సవరణలు కూడా చేసారు. అవేమనగా – " ***ఎప్పటి వరకైతే హింది పూర్తి స్థాయిలో అధికార భాషగా స్వీకరించబడదో అప్పటి వరకు భారత కేంద్ర ప్రభుత్వం తమ ఉత్తర – ప్రత్యుత్తరాలను ఇంగ్లీష్ లో కూడా జరుపవచ్చును."***

**కీలక పదాలు:** అధికార భాష, జాతీయ భాష, ప్రాంతీయ భాష, ప్రజలు, ఉత్తర – ప్రత్యుత్తరాలు, రాజ్యాంగం, అమలు, కాలపరిమితి, కార్యకలాపాలు, ఆర్టికల్స్, ఆదేశాలు, ఇంగ్లీష్, హింగ్లిష్, అంతర్జాతీయ అంకెలు, హింది, దేవనాగరి, లిపి, వెలుసుబాటు/ఐచ్చికం (ఆప్షన్), కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి, పార్లమెంట్, శాశనసభ, రాజ్యాంగ పరిషత్, ముసాయిదా కమిటీ, వ్యావహారిక రూపం, యూనియన్ ఆఫ్ ఇండియా, హింది దివస్ (హింది దినోత్సవం), రాజకియాలు, సెప్టెంబర్ 14, శ్రేణి.

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరం అనగా క్రీ.శ. 1950. నుండి 15 సంవత్సరాల వరకే ఇంగ్లీష్ లో కేంద్ర ప్రభుత్వం తమ అధికారిక కార్యకలాపాలకు సంబంధించిన ఉత్తర – ప్రత్యుత్తరాలు జారపడానికి అనుమతించాలని ఆదేశించారు. అనగా క్రీ.శ. 1965 వరకే ఇంగ్లీష్ భాషను భారత కేంద్ర ప్రభుత్వం తమ కార్యకలాపాల కొరకు ఉపయోగించటానికి కాల పరిమితిని విధించారు. కానీ, తరువాత రాజ్యాంగ సవరణ ద్వార ఈ కాల పరిమితిని అనిచ్చిత కాలానికి పొడిగించారు. భారత రాజ్యాంగం ద్వార

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 84-89

రాజ్యాంగ కర్తలు హిందీని భారతదేశానికి అధికార భాషగా ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారి కార్యకలాపాలు ఎక్కువ శాతం ఇంగ్లీష్ లోనే జరుపుతున్నారు. ఇప్పటికి భారతదేశంలో ఇంగ్లీష్ భాషాధిపత్యం అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది.

భారత కేంద్ర ప్రభుత్వానికి అధికార భాషగానే కాకుండా భారతదేశంలో కొన్ని రాష్ట్రాలకు హిందీ తమ రాష్ట్ర ప్రభుత్వాల అధికార భాషగా కూడా స్వీకరించబడింది. అవి 1.ఉత్తర ప్రదేశ్, 2.హిమాచల్ ప్రదేశ్, 3.ఢిల్లీ, 4. హరియాణ, 5.మధ్య ప్రదేశ్ 6. రాజస్తాన్, 7.బీహార్, 8.ఝార్ఖండ్, 9.ఛత్తీస్గడ్, 10.ఉత్తరాంచల్ (ఉత్తరాఖండ్). ఇతర రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రాల ప్రాంతీయ భాషలు అధికార భాషలుగా కొనసాగుతున్నాయి. ఐతే ఇక్కడ కూడా ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లీష్ లో ప్రభుత్వ ఉత్తర-ప్రత్యుత్తరాలు జరగడం గమనించదగిన (బాధ పడవలసిన) విషయం.

దీని సారాంశం ఏమిటంటే ఇంగ్లీష్ ను ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర అధికార భాషగా రాజ్యాంగ పద్ధతిలో స్వీకరించలేదు. కాని, అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉన్నతోద్యోగులు వ్యావహారిక రూపంలో ప్రభుత్వ కార్యకలాపాలకు ఇంగ్లీష్ ను విరివిగా ఉపయోగిస్తున్నారు.

*జాతీయ భాష*

జాతీయ భాషకు మరియు అధికార భాషకు మధ్య ఉన్న తేడాని అర్థం చేసుకోవాలి. " ***అత్యధిక సంఖ్యలో ప్రజలు మాట్లాడే భాషనే ఆ దేశానికి జాతీయ భాషగా గుర్తిస్తారు.*** " ఎప్పుడైనా, ఏదైనా ఒక భాష దాని గొప్పతనం వలన ఆ దేశంలో విస్తృత భూభాగంలో, అధిక సంఖ్యలో ప్రజల చేత ఉపయోగించబడితే ఆ భాష స్వతహాగా " ***జాతీయ భాష*** " హోదాని పొందుతుంది. ఈ విధంగా చూసినప్పుడు హిందీ భారతదేశానికి జాతీయ భాషే, ఎందుకంటె పైన పేర్కొన్న అన్ని గుణాలు హిందీ భాషకు ఉన్నాయి. ఐతే భారత రాజ్యాంగం ఇప్పటి వరకు తను గుర్తించిన అన్ని భాషల్ని కూడా ***"జాతీయ భాషలుగానే"*** పరిగణించింది.

భారత రాజ్యాంగంలో **ఆర్టికల్స్ 343 నుండి 351** వరకు అధికార భాషకు సంబంధించినవపె. వీటి ద్వార మనకు స్పష్టంగా తెలిసే విషయం ఏమిటంటే యూనియన్ ఆఫ్ ఇండియా కి **అధికార భాష "హిందీ"** కాగా, దాని **లిపి "దేవనాగరి"**.

ఇక్కడ గమనించదగిన విషయం ఏమిటంటే హిందీ భారత దేశంలో "అధికార భాషే". దీనితో పాటు భారతదేశంలో అధిక సంఖ్యలో ప్రజలు మాట్లాడే/ఉపయోగించే భాష కూడా కావటం వలన ఇది "జాతీయ భాష" కూడా. కానీ, ఎక్కడైతే రాజ్యాంగ పరంగా "అధికార భాష" కు (తగిన) గౌరవ మర్యాదలు ఇవ్వబడతాయో, అక్కడ "జాతీయ భాష" అనే హోదాకు రాజ్యాంగ పరంగా లభించే ప్రత్యేకత ఏమి ఉండదు.

***భారత కేంద్ర ప్రభుత్వ అధికార భాష గురించి భారత రాజ్యాంగం ఏమి చెబుతుంది ?***

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 84-89

**భారత రత్న డా. బీ. ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షులుగా ఉన్నారు.** ఈ ముసాయిదా కమిటీ ముందున్న గొప్ప ప్రశ్నమంటే – భారతదేశానికి అధికార భాషగా ఏ భాషను గుర్తించాలి ? విస్తృత స్థాయిలో చర్చించిన తరువాత క్రీ.శ. 1949వ. సం. సెప్టెంబర్ 14వ. తేదీన. **భారత రాజ్యాంగ సభ (రాజ్యాంగ పరిషత్)** ఒక ఓటు మెజారిటీతో భారతదేశానికి హిందీని అధికార భాషగా గుర్తించాలని నిర్ణయించింది. కాబట్టే మనందరం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ. తేదిన "**హింది దివస్" (హింది దినోత్సవం)** వేడుకల్ని జరుపుకుంటున్నాము.

రాజ్యాంగంలోని 17వ. భాగంలోని 1వ. అధ్యాయంలో ఆర్టికల్ 343 (i) ని అనుసరించి – " యూనియన్ అఫ్ ఇండియా కి అధికార భాష "హిందీ" మరియు దాని లిపిగా "దేవనాగరి" గుర్తించబడ్డాయి. దీనితో పాటు కేంద్రానికి-యూనియన్కి సంబంధించిన తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే అంకెలు – "అంతర్జాతీయ రూపాన్ని సంతరించుకున్న భారతీయ భాషల్లోని అంకెల్ని స్వీకరించారు." కానీ, ఇదే ఆర్టికల్ లో తెలియజేయబడిన మరో విషయం ఏమిటంటే "రాజ్యాంగం అమల్లోకి వచ్చింది మొదలు 15 సంవత్సరాల వరకు అన్ని రకాల కార్యకలాపాలు ఇంగ్లీష్ లో కూడా జరుపబడును" కానీ, 15 సంవత్సరాల తరువాత కూడా రాజకీయ వత్తిడి వలన భారత కేంద్ర ప్రభుత్వం దీని కాల పరిమితిని పెంచింది. దీని ఫలితంగా అన్ని రకాల ఉత్తర-ప్రత్యుత్తరాలకు ఇప్పటికి నిరాటంకంగా ఇంగ్లీష్ను (హింగ్లిష్) ఉపయోగిస్తున్నారు. యూనియన్ అఫ్ ఇండియా కి హింది అధికార భాషైనప్పటికీ, ఇంగ్లీష్తో గట్టిగా డీ కొనాల్సి వస్తుంది.

భారత రాజ్యాంగంలో 17వ. భాగంలోని 1వ. అధ్యాయంలో ఆర్టికల్ 343 నుండి 351 వరకు అధికార భాషకు సంబంధించిన వివరాలు సవివరంగా లభిస్తాయి.

***<u>అధికార భాషకు సంబంధించి ఏ ఆర్టికల్ ఏం చెబుతుంది ?</u>***

ఆర్టికల్ 343 ప్రకారం – "***యూనియన్ అఫ్ ఇండియా***" కి ***"అధికార భాష***" "***హింది"***, దాని "***లిపి"*** ***"దేవనాగరి***", దీంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికమైన అంకెల్ని ఉపయోగించటం.

1. ఆర్టికల్ 344 – భారత రాష్ట్రపతి ద్వార "***అధికార భాషా కమిషన్***" మరియు "***అధికార భాషా సంఘం***" ఏర్పాటుకు సంబంధించినది.
2. ఆర్టికల్ 345, 346,347 "***ప్రాంతీయ భాషలకు***" సంబంధించినవి.
3. ఆర్టికల్ 348 – సుప్రీంకోర్టు, హైకోర్టులు వెలువరించే తీర్పులు, రూలింగ్లు-ఆదేశాలు, పార్లమెంట్, శాసనసభలు మరియు విధాన సభల్లో రూపొందించే చట్టాలకు సంబంధించి ఉపయోగించవలసిన భాష గురించి వివరిస్తుంది.
4. ఆర్టికల్ 349 లో భాషకు సంబంధించిన విధి-విధానాలు, దాని పరిధి, విస్తృతి గురించిన వివరణలు పొందుపరిచారు.
5. ఆర్టికల్ 350 లో సామాన్య ప్రజలు తమ పిర్యాదుల్ని – సందేహాల్ని (పరిష్కారం కోరుతూ) వ్యక్త పరుస్తూ చేసుకునే దరఖాస్తుకు ఉపయోగించే భాష మరియు ప్రాధమిక స్థాయిలో మాతృ భాషలో విద్యాభ్యాసం చేసే సౌకర్యం,

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 84-89

ఇంకా ఇతర అల్ప సంఖ్యాక ప్రజలు ఉపయోగించే భాషలు గురించిన దిశా-నిర్దేశాలు పొందుపరిచారు మన రాజ్యాంగ నిర్మాతలు.

6. ఆర్టికల్ 351– అధికార భాష పట్ల కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యత మరియు దాని కర్తవ్యం గురించి తెలియజేస్తుంది. హిందీ భాషా ప్రచార-ప్రసారాలు మరియు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధిగా వాటిని పాటించి తీరాలి.

ఇవి కాక భారత రాష్ట్రపతి ది. ***03-12-1955న. RC.NO.59/2/54*** ద్వార కేంద్ర ప్రభుత్వం తన అవసరాలు మరియు ప్రయోజనాల కోసం ***"హిందీ భాషా ఆదేశాలు (ఆర్డర్స్)-1955***" పేరున సర్క్యులర్ / మెమోని విడుదల (జారీ) చేసారు. దీని ప్రకారం ఇంగ్లీష్తో పాటు హిందీని ఈ క్రింది తెలియజేసిన సందర్భాలలో ఉపయోగించాలి.

1. ప్రజలతో ప్రభుత్వం ఉత్తర-ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు.
2. పరిపాలనా సంబంధమైన రిపోర్టులు, ప్రభుత్వం యొక్క లక్ష్యాలు, సంకల్పాలు మొదలుగు వాటి గురించి పార్లమెంటులో ప్రస్తావించే వివిధ రిపోర్టుల కొరకు.
3. హిందీ అధికార భాషగా కలిగిన రాష్ట్రాలతో ఉత్తర-ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు.
4. ఇతర దేశాల(విదేశీ)ప్రభుత్వాలతో మరియు అంతర్జాతీయ సదస్సులు-సంఘాలతో ఉత్తర-ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు
5. అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకునేటప్పుడు మరియు విదేశాలు / అంతర్జాతీయ సంస్థలు నుండి అప్పులు-ఋణ పత్రాలు పొందేటప్పుడు.

పైన తెలిపిన విషయాలను బట్టి – అధికార భాషకు దక్కవలసిన స్థానం, గౌరవం భారత రాజ్యాంగం ద్వార హిందీ భాషకు ఇవ్వబడ్డాయి. కానీ,దీంతో పాటు "***ఇంగ్లీష్ భాష***" అనే మరొక ***వెలుసుబాటు/ఐచ్ఛికం (ఆప్షన్)*** కూడా ఇవ్వబడింది. దీని ఫలితంగా ఇంగ్లీష్ భాషాభిమానులైన ప్రభుత్వ ఉన్నతాధికారులు హిందీకి బదులుగా ఇంగ్లీష్ ని నిరంతరం నిరాటంకంగా ఉపయోగిస్తూనే ఉన్నారు.

***అధికార భాషా కమిషన్***

భారత రాజ్యాంగంలో **ఆర్టికల్ 344** ను అనుసరించి ***అప్పటి భారత రాష్ట్రపతి డా. బాబు రాజేంద్రప్రసాద్*** 07-06-1955న. ***బాలగంగాధర్ ఖేర్ (బీ. జీ.ఖేర్)*** అధ్యక్షతన "***అధికార భాషా కమిషన్***" ఏర్పాటు చేసారు. యూనియన్ అఫ్ ఇండియా లోని వివిధ రాష్ట్రాల నుండి ***20 మందిని సభ్యులుగా*** (ఎన్నుకున్నారు) నియమించారు. ఈ కమిషన్ వారు 19 సిపార్సులు చేసారు.

***అధికార భాషా విధి-విధానాలు: 1976 :*** అధికార భాషా విధి-విధానాలు 1976 వలన హిందీ భాషను వీలైనంత ఎక్కువ ఉపయోగించటం కోసం కొంత ప్రభావంతమైన (చెప్పుకోదగిన), ముందడుగు పడింది. ఈ విధి-విధానాల్లో కొన్ని ముఖ్యమైనవి.

***యూనియన్ ఆఫ్ ఇండియా ని మూడు వర్గాలుగా విభజించారు***. అవి,

***(క)*** లేదా ***మొదట శ్రేణి*** :- ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, హరియాణ,హిమాచల్ ప్రదేశ్ మరియు దేశ రాజధాని డిల్లీ (ఇవన్నీ హిందీ భాషా ప్రాంతాలు)

***(ఖ) లేదా రెండవ శ్రేణి*** :- పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, చండీఘడ్ మరియు అండమాన్ నికోబార్ దీవులు. ఈ రాష్ట్రాలను రెండవ శ్రేణి గా వర్గీకరించారు.

***(గ)*** లేదా ***మూడవ శ్రేణి*** :- మిగిలిన రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్ని మూడవ శ్రేణి గా వర్గీకరించారు.

***వర్గీకరణ అనంతరం ఈ క్రింది ఆదేశాలు జారీ చేసారు***.

1. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుండి ***మొదటి శ్రేణిలోని (క)*** రాష్ట్రాలకు పంపించే అన్ని రకాల జీ.ఓ.లు (GO), ఉత్తరాలు, లేఖలు, సర్క్యులర్స్, మెమోలు మొదలగు సమాచార పత్రాలను దేవనాగరి లిపిని ఉపయోగించి, హిందీ భాషలో వ్రాసి పంపించాలి. ఒక వేళ ఏదైనా ఇంగ్లీష్ లో ఉన్న లెటర్ పంపించవలసి వస్తే దానికి హిందీ అనువాదం కూడా తప్పనిసరిగా పంపబడును.
2. ***(ఖ) రెండవ శ్రేణి*** లోని రాష్ట్రాలకు అన్ని రకాల జీ.ఓ.(GO) లు, ఉత్తరాలు, లేఖలు, సర్క్యులర్స్, మెమోలు, మొదలగు సమాచార పత్రాలను హిందీ మరియు ఇంగ్లీష్ రెండు భాషల్లోను పంపించవచ్చు.(పంపించాలి)
3. ***(గ) మూడవ శ్రేణిలో*** ని రాష్ట్రాలకు పైన తెలిపిన అన్ని రకాల సమాచార పత్రాలను ఇంగ్లీష్ లో పంపబడును.
4. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హిందీలో వచ్చే ఉత్తరాలకు-ప్రత్యుత్తరం తప్పని సరిగా హిందీలోనే ఇవ్వబడును
5. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని రకాల సర్క్యులర్స్, నోటీసులు, రిజిష్టర్స్ మొదలగున్నవి హిందీ మరియు ఇంగ్లీష్ రెండు భాషల్లోను అందుబాటులో ఉంటాయి.
6. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు హిందీ లేదా ఇంగ్లీష్ లో నోట్ వ్రాయగలరు.
7. ఏ కార్యాలయంలోనైనా 80% కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు హిందీ లో పనిచేసేటట్లయితే అక్కడ నోట్, నోటీసులు, సర్క్యులర్స్ మొదలగు పనులన్నీ కేవలం హిందీలోనే చేయమని ఆదేశించవచ్చు/ అడగవచ్చు
8. ప్రతి కార్యాలయానికి చెందిన అధిపతి యొక్క గురుతర బాధ్యత ఏంటంటే – **అధికార భాషా విధి-విధానాలను సముచితంగా గౌరవిస్తూ విధిగా ఆచరించే విధంగా చూడాలి.**

భారత రాజ్యాంగం పరంగా హిందీ భాషా పరిస్థితి చాల దృఢమైనది. కానీ, ఇంగ్లీష్ బాగా తెలిసిన పరిపానాధికారుల కుట్రల వలన ఇప్పటికీ కూడా హిందీలో వందకి వందశాతం పని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లోను జరగడం లేదు. రాజకీయ ఆకాంక్ష లేకపోవటం వలన హిందీ భాష తన అధికార భాషా హోదాని పూర్తి స్థాయిలో పొందలేకపోయింది / పొందలేకపోతుంది.

**ఆధార గ్రంథాలు**:

1.డా. అశోక్ తివారీ, ప్రతియోగిత సాహిత్య సిరీస్ హిందీ – సాహిత్య భవన్, ఆగ్రా.

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 84-89

2.అధికార భాష హిందీ హ్యాండ్ బుక్ – మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్.

3.రాజభాష హింది లేఖన్ – సెంట్రల్ హింది డైరెక్టరేట్

4.ఇంట్రడక్షన్ టు ది కానస్టిస్టూషన్ – డి. డి. బసు , లెక్లిస్ నెక్లిస్

5.దీ సాహిత్య సంఘం, సం. డా. డబ్ల్యు మాయాదేవి, తెలుగు అకాడమీ, హైదరాబాద్.